శ్రీ

కాళహస్తీశ్వర శతకము

13138

శ్రీ

కాకానీశ్వర శతకము

బ్రహ్మశ్రీ బండ్లమూడి వేంకటశాస్త్రి

కృతము.

పెదకాకాని

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము

వారి ద్రవ్యసహాయముతో ముద్రింపబడినది.

మొదటికూర్పు 2000 కాపీలు

అనసూయ ముద్రాక్షరశాల, గుంటూరు.

1938

Rights Reserved] [వెల 0-1-0

శ్రీ

కాకానీశ్వర శతకము

బ్రహ్మశ్రీ బండ్లమూడి వేంకటశాస్త్రి
కృతము.

పెదకాకాని

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానము
వారి ద్రవ్యసహాయముతో ముద్రింపబడినది.

మొదటికూర్పు 2000 కాపీలు

అనసూయా ముద్రాక్షరశాల, గుంటూరు.

1938

Rights Reserved] [వెల 0-1-0

విజ్ఞప్తి

భక్తాగ్రేసరులారా!

పరమేశ్వరానుగ్రహమున, శ్రీ కాకానీశ్వర శతకమును ప్రచురింపగలిగినాము. ఈశతకమత్యంత రసోపేతమై, భక్తజనమున కాహ్లాదమును గలిగించునదై యలరారుచున్నది. ఇది బ్రహ్మశ్రీ బల్లమూడి వేంకటశాస్త్రిగారిచే రచియింపబడి, శ్రీ పెదకాకాని మల్లేశ్వరస్వామివారి సందర్శనార్థమేతెంచు భక్తజనోపయోగార్థము, శ్రీ స్వామివారి దేవస్థానమువారిచే అచ్చొత్తింపబడినది.

భక్తులందరును భక్తిరసపూరితమగు, నీశతకమును చదివి ఆనందించుటయేగాక మున్ముందిట్టి పుస్తకములను దేవస్థానముతరఫున ప్రచురించి భక్తిప్రచారము చేయుటకుగాను తోడ్పడవలసినదిగా వేడుకొనుచున్నాను ఉడుతాభక్తియనునట్లు, శక్తివంచనలేకుండా తామొల్లగుచేయు ధనసహాయమునకు దేవస్థానమువారుకృతజ్ఞులు. మంచిపనులను చేయుటయందాదరము జూపు తమబోంట్లకు యింతకుమించి వ్రాయనవసరము లేదు.

సర్వేజనా స్సుజనో భవంతు.

పెదకాకాని

1—2—38

ఇట్లు బుధజనవిధేయుడు
మల్లెపెద్ది శ్రీకృష్ణయ్యచౌదరి
శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానం మేనేజరు

శ్రీ

శుభమస్తు

శ్రీ హయగ్రీవాయనమః

కాకానీశ్వర శతకము

(౧)

మ॥ పదమున్ మ్రొక్కెద భక్తి వేడెదను నే భాగ్యాలవాలా సదా
సదయా నిర్మలచిత్త శంకర మహాత్మా నాత్మ గోపావా
మదిలో నెంచుము నీనిగా తుమనుచు న్నాన్యాత్మ సర్వేశ్వరా
పెదకాకాని పురాధినాథ శివ నప్రేమున్వడి బ్రోవుమా.

మ॥ సదయాపాంగ శశాంకశేఖరుడ యీశా లోకరక్షామణీ
త్రిదశాధీశ మునీంద్రసేవితపదా దేవప్రభావోన్నతా
యుదయానీకహృదంతరాళతతిహాహాకారసంధాయకా॥ పెద॥

మ॥ విదితంబయ్యెను నీదుకీర్తి దిశల న్విశ్వేశ్వరా భర్తృఁగ
పదిమారుల్ గిరిజేరి విశ్వోద్భయమా బ్రహ్మాండమా బ్రోచెదన్
యిదినా కెంతటిగొప్ప కార్యమనుచున్ యేర్పడన్నావగా॥ పె॥ 3

మ॥ సుదినంబానది సూర్యబింబదిశలో శోభిల్లు కాలంబునన్
పదిమారుల్ శివ శంకరాయనుచు సంభావించినన్ భక్తితో
పదనంబాయన జేరునన్నిలు వేదాంతార్థమిందేరుగా ॥పె॥ 4

కాళాహస్తీశ్వర శతకము

మ॥ హృదయంబాస్త్రిమునీకునిక్కముగ నోయీశాజగద్రక్షకా
వదనంబిందునిభంబు హస్తముసదా భక్తేష్టసంధాయినీ
మదిలో నెంతువు దీనరక్షణముచు బల్మారుల్సతివల్లభా॥పె॥ 5

మ॥ కననంబందున నిన్ను వేడియొగదా ఖండించెనఘౌఘమున్
మనలో పద్మభవుండు రాఘవుడు వేమారున్ బ్రదేంద్రోత్తమా
ఇదిగాకన్ స్మరియించు మాధవుడు నోయీశా నినున్ సర్వదా ॥పె॥

మ॥ తలచిని నామము నెంచుమాధవుడు మొత్తోవింతనా
స్వాంతముల్
పదునారు విధంబులన్ ప్రాగడి వేడి పూజమ్మ యిచ్చోటికిన్
ఇదినిస్థానము యింపుమీలక్ష్మినికిన్ యింపౌనానందముల్ ॥పె॥ 7

మ॥ మదిలో గోరెద నీపదసంగతిని నే మాన్యాస్పదా శంకరా
ఇకనీనియమము లేకయున్నయడ నేనిండెన్ వేడెదన్
మదిలో నెంచుము భక్తితో నియమమ్మ నాకునీసంగతిన్ ॥పె॥ 8

మ॥ పదమున్ యెన్నిన ఉన్నతంబునిడ నీభావంబు బోధ్యాగదా
ఇది లేదేయేను వారాలు లేదుగదా నీకింకేస్సు నాభాగ్యమా
పదిమారుల్మది వేడినాగ నవు సన్మార్గాస్పదా శంకరా॥పె॥ 9

మ॥ ఇదినీకేలర యిందుశేఖరుడ ఓయీ భక్తరక్షామణీ
ముదిజాయామణి ఒప్పె రాఘవుడె సమ్మోదంబునీకాయరా
మదిలేదాసనుగావరాదటర నామం జేరుచుంతింతురా॥పె॥ 10

మ॥ ఇదిగో జూడుము భక్తిసంఘమును మాన్యశాస్త్ర పత్రేక్షణా
మదినీనామము నెన్నుచుండెనుసదా మా కేలజింతింతువ

ఇది నీకిచ్చెను బుచ్చెకొమ్మ దయతో నీభక్తిసద్రత్నము
న్పద కాకానిపురాధినాధ శివ నద్రేశ్వరస్వామిశ్రీప్రభూ. 11

మ॥ మదమాత్సర్యవిహీన మానసుడ తెమ్మాయిమ్మ
మాకిష్టముల్
యదిగాకుండిన గోలజేతుము నినున్ యుక్తైసన్సౌజన్యమున్
హృది భావింతుము దేవదేవ సదయా యిందీవరాక్షావరా॥ పె॥

మ॥ మదిరాక్షీ గిరిజాంబ గూడి గుడిలో మత్తేభసచ్చర్మమున్
మదిదీర న్మయిసింపగప్పుకొని సన్మానించుచు న్నాభినిన్
పదిలంబేర్పడబంధు కొందువసదా బద్మాక్షు లెమ్మాయిక॥ న్పా॥ 13

మ॥ ఇదిగో భస్మము బుష్పజాలమిదిగో యిమ్మైనగోక్షీరమున్
ఇదిగో బాద్యము దివ్యవస్త్రమిదిగో యీశాన్యదిక్పాలకా
ఇదిగో గంధము గాంగవారి యిదిగో యింపొప్పు శాల్యన్నము॥ న్పా॥

మ॥ సదయా యిమ్మువరమ్ము వేగముగ చాల్ప్రేమించుగా తిన్యమున్
ముదముప్పొందుచువచ్చె భక్తతతిసమ్మోహమ్ము పోగొట్టుమా
ఉదయంబాదిగ వేడుచుండెదుగదా యుత్ఫుల్లపద్మేక్షణా॥ పె॥ 15

మ॥ తుదిహీనుండవు నిర్వికారుడవు సంతోషాబ్ధి మగ్నుండవున్
ముదిమిన్జెందని దివ్యరూపుడవు సమ్మోహావ్యథాసంహరా
మదినుత్సాహము గల్గజేయుము మహాన్మాంగళ్యసంధాయకా॥ పె

మ॥ మొదలున్నంతము లేనివాడవును సమ్మోహాంధకారాగ్నివిన్
గద చేతన్గొని దుష్టదానవతతిన్ ఖండించు వీరుండవున్
ఉదితానందఘనాభిరాముడవు క్షీరోదాత్తమిత్రుండవున్॥ పె॥ 17

మ॥ సదయుల్ శాంతులు ధీరసత్తములు సంసారుల్ సుధేంద్రోత్తముల్
విదితానంద ఘనాభిరాములును యుర్వీనాథులాశావశుల్
మదిలో నెంతురుగా చెలిన్నువిభవోన్మత్తుల్ సదాధీవరా॥ పె॥ 18

మ॥ త్రిదశవ్రాతము వాసవౌఘము మహాదేవాభిధానున్ని నుం
మదిభావించియె యుత్సహించెనుగదా మాన్యన్ ప్రమోదాన్వితు
న్యదధస్సర్పనుమంధరాచలము చేయుద్యోగ సంభావితున్॥ పె॥

మ॥ మృదుపాదాంబుజ నీలకంఠ వరదా మీనాక్షిలోలా శుభాం
కద దివ్యాభరణాఖిలాశ్రయ శశాంకాగ్ని ప్రభావిస్ఫుర
ద్వదనా శాశ్వతరమ్యభూషణలసద్వాద ప్రకారాంచితా॥ పె॥

మ॥ సదనంబారయ నిష్కళంకము తనుచ్ఛాయాతిరమ్యంబు శా
రదచంద్రాననజాయ పుత్రులు మహారమ్యాస్పదుల్ మిత్రులున్
సదయుండీవు సమస్తకాలములు వాంఛల్ దీర్చు నిష్టార్థికిన్॥ పె॥ 21

మ॥ అదరున్ ద్రవ్యము నీకు పేరువిని తానల్లాడు హాహాయనున్
బెదరున్ భీతిలు పేరుచెప్పను శివా భీమాయనున్ శంకరా
ఇదిగా రిక్తుడె నేనెక్కడికి బోధ క్షేత్రాగ్ర సంపాదకా॥ పె॥ 22

మ॥ వదలజ్ఞేయుము సర్వరోగసమితి న్వాంఛల్వడి న్గార్పుమా
ముదమున్నొందగజేయుమా హరుడ సమ్మోదాద్రిమూర్ధోజ్వలా
మదినే నెంచిన కార్యమిమ్ము దయతో మార్తాండ తేజోనిధీ॥ పె॥

మ॥ మొదలేనీవని బల్కు వేదతతి సమ్మోదింతు రామాటకున్
త్రిదశుల్ జ్ఞానఫలార్యులు త్తము ధరిత్రీశుల్ మునీంద్రోత్తముల్
విదితజ్ఞానులు శాస్త్రవేత్తలగు బ్రహ్మర్షి దేవుల స్వాంతమున్॥ పె॥ 24

సుదతీ రత్నచయంబు లింపుదనరన్ శోభిల్లు హారాళితో
నుదకాపూరిత రుక్మపాత్రతతితో నుత్ఫుల్లపద్మాళితో
గదలెన్నుప్పఫలాళితో గనుము వేగా మారిదివ్యాకృతీ॥ పె॥ 25

మ॥ చదువుల్ సంధ్యలు వేదశాస్త్రములు యీశాధీశ నీవేగదా
మదిలో నెన్నిన యెన్నిమారులును భీమా వేదవేద్యాలయా
మదిచాంచల్యముగల్గ వేరునగుసామాధ్యక్షుబోధాలయా॥ పె॥

మ॥ మదినీవేగద కార్యకారణ సమామాసంబులు న్నీవెగా
సుదినంబుల్ క్రతుజాలమున్ ఋతువులాశోద్దేశ్యనామంబులు
న్మదిసూహించిననీవెగా వెసదయామాభాగ్యమా శ్రీకరా॥ పె॥ 27

మ॥ ఇది నా కేలర సుందరాంగ విజయా యిమ్మాదగన్గోరికల్
సదయాసర్వమునీంద్రహృద్యహృదయాశాంతాకృతీ॥ శరహా
విదితానందపు రేంద్రవంద్యచరణా విశ్వేశ్వరా విశ్వదా॥ పె॥28

మ॥ గుదబంధంబొనరించి గాల్మడిముచేగూర్చుండి బల్జక్కగా
మది నీకర్పణజేసి సంతతము కామారి న్నినున్వేడినన్
మదినుత్సాహముగల్గదాగననుభీమాశ తునాపైదగన్॥ పె॥29

మ॥ మదసంసక్తులుశాంతచిత్తులునుసామాన్యుల్బుధుల్ఘో౯ధులున్
విదితాజ్ఞాన వినాశహేతువులు వేర్వేరాను యజ్ఞానికి
న్మదిబంధించె నీ మానసోత్తముల కీమార్గంబులేపారునా॥ పె

మ॥ సదయా పద్మభవాదిదేవతలు విశ్వాసాధికుం డీశుడే
ముదముజ్జేయునటంచు మెచ్చుదురుసమ్మోదంబుతో నిన్నదా
ఇదినీకేగలదయ్యశంకరుడ యింకేస్వామికిన్ లేదుపో॥ పె॥31

మ॥ మదిరాపాంగ సురాంగనన్నుతపదా మాలిన్యహీనా వరా
కుసుశ్రేణ్యాటును జేసి నాహృదిలో గూర్చుండుమా సర్వదా
ఇదె నే గోరెద నిమ్ము నాకిపుడె దుర్గేష్టసంధాయకా॥ పె॥32

మ॥ అదియున్ రావణుజంప రాఘవుడు తానాజిన్భవన్నామము
న్మదిలో నెంచి మరొక్కమారుగను సన్మార్గన్నుతారీశ్వరున్
ఉదరంబారగ గొట్టి బాణతతి చేయున్మాలము న్జేసెగా॥ పె॥33

మ॥ మృదువాక్యామృతసిక్తభక్తజన భూమీంద్రేశదివ్యాకృతీ
పదపద్మద్వయమేను మ్రొక్కెదను గోత్రా దేవదేవోత్తమా
వదలన్జేయుము పాపసంఘమును మావాంఛల్లయున్గూర్పుమా॥ పె॥

మ॥ అదియాహ్లాదహరా మృదూత్పలపదా యానంద బోధాకృతీ
పదిలంబొప్పెడ జేయుమా శుభము మా పాపంబుల న్ద్రుంపుమా
ఇదియే గోరెద నేను నిత్యమును నేమింకేమియాలోచనా॥ పె॥35

మ॥ అది నీచేతనుగాకయున్న జెప్పుమా యన్నయ్యనే వేడెదన్
అదిగాకుండిన నంబతో జెపుదు నాహ్లాదంబుతో నీశ్వరా
మృదువాక్యామృతమీయుమా దయను నామీదన్దయ
న్జూపుమా॥ పె॥ 36

మ॥ మదముస్వీడితి మత్సరంబును వడిన్మల్లేశ్వరా వీడితిన్
కుదిరెన్భక్తి దిగీశ నీదు పయినాకోర్కెల్లయున్గూర్పుమా
పదపంకేరుహమిమ్ము సద్ధృదయ సద్భాగ్యసదానందదా॥ పె॥

మ॥ మృదువస్త్రావళి మీదగప్పగొని యేమీదీనిభాగ్యంబనన్
అదిగో వచ్చుచునుండె సత్ప్రభయు గంగాధీశ రత్నాళితో
మదిదీరన్నభమొత్తుచుస్స్వరగతిన్ మల్లేశ ఘంటాళితో॥ పె

మ॥ అదరన్నూభిమిన్నపేంద్రజాలముమహాహంభావయుక్తంబుగా
గదలెన్నీకు పదారవిందములు గాంక్షల్ద్రిర సేవించనో
సదయానందద సత్యసంధవరదా సర్వేశ్వరాశంకరా॥ పె॥ 39

మ॥ పదిరూపంబులుదాల్చి మాధవుడుకోపాటోపమేపార దుర్
హృదుపై బాణపరంపరల్గానిపితా హింసింప నీనామము
న్బదిమారు ల్మదినెంచి వేయుశరముల్బాంతంబుతో నీశ్వరా॥ పె

మ॥ చదువా లేదు మరేమియుజ్ఞానక యాశా నాకుబల్లెన్నరూ
ముదిమిజ్ఞెందకుమానసంబు నొగు పైమోసంబుల జ్ఞేయుగా
నిదిగూడన్గలదయ్యగూఢమతినై యేప్రొద్దునేనుండెదన్॥ పె॥

మ॥ అదరన్గొట్టగు సత్యవాక్యవిభవు న్నన్యాయు జేబట్టెదన్
బెదరింతు న్శివశంకరాయనెడి గంభీరాత్మ నెల్లప్పుడున్
ఇదినేనెప్పుడుదప్ప సత్యమిదియూనీశామదిన్యాశ్వితా॥ పె॥ 42

మ॥ కదలీనింబరసాలసాలవకులార్కాశోకపున్నాగ బి
ల్వదళాభూషిత రమ్యరణ్యనిలయా వ్యాసాదినుత్యాస్పదా
మదనాహంకృతిసంహరామృదువిదామల్లేశ్వరాశ్రీకరా॥ పె॥

మ॥ మృదువల్లీశతకాంతిభూషిత మహామృద్వంగిగంగాసతీ
వదనాంభోజసుదీప్తిదీపితపదా వాంఛ ల్దయన్గూర్పుమా
పొదలున్బుష్పచయంబులున్నదులు కుంపుల్గాడిరాసాగరా॥ పె॥

మ॥ నదముల్నాశ్వితరత్న భూషిత మహానాగేంద్రజాలంబులు
న్నదధుల్పర్వతరాజబృందములు హీనోద్భిన్న వృక్షంబులు
న్బదముల్గ్రొక్కను వచ్చియుండెను మహాభాగ్యాలవాలా
శుభా॥ పెద॥ 45

మ॥ మృదురత్నద్యుతి దీపితాంబర లసన్మృద్వంగి దుర్గామిళ
న్మృదుసర్వాంగవిభూతిభాసిత మహామృద్వంగ చంద్రాననా
మృదుదివ్యాభరణామృదూన్నతపదామృద్వన్నభోక్తాసుధీ॥ పెద॥

మ॥ ఉదయంబందున లేచి యాలయము భక్త్యుద్రేకత జూచినన్
బదిమారు ల్మహిసీదు నామమును సంభాషించినన్ భక్తిచే
ముద మేర్పాటగు గల్గు భాగ్యమును నామోదూఖ్యాతిసత్వాధికా ॥పె

మ॥ పదపద్మంబుల దట్టుచు న్భువినితా బల్మారుని న్వేడుచున్
ఇదిగో యీశ్వరునాలయంబనుచు నార్యేశానినున్నిమ్మయే
యదిగో వచ్చుచునున్న దశ్వతతి యాహా యంచు సంతోషిమై॥ పె॥

మ॥ ఇదిగో జూడుము రాశకుంతల భవానీశాబ్జపత్రేక్షణా
మదినిన్నిల్పి బసుండు నిత్యమును గామారీ వనుంబ్రోవుమా
యిదె నాకీయుము బుత్రభిక్షమనుచున్ని కీర్తిగా వేడుచున్ ॥ పె॥49

మ॥ మదమాతంగ రథాశ్వగోమహిష సామ్రాజ్యాది భాగ్యావళి
న్మదినే నెంచి దలంచినాడ నిను గామాధిక్య మేపారగా
సదయా యిమ్మరయుంబు సన్వగడని సామర్థ్యముం జూపుమా॥ పె॥50

మ॥ సదసద్భేదవిహీనమానస సరోజా సక్త పాదాంబుజా
మదసంజాతసుగర్వదూషిత మనోమాలిన్య దోషాపహా
మదనాహంకృతిగర్వభంగచతురా మాన్యాసతీవల్లభా॥ పె॥

మ॥ మదినేగోరితి బుత్రుసీయుమని శ్రీమాదేవ భాగ్యోన్నతు
న్సదయు న్వ్యంతుని స్వర్గాలయుమహాచార్వంగు దీర్ఘాయుని
మదిరాపాంగుని బూర్ణచంద్రసుముఖు న్మాన్యున్ బధేంద్రో
త్తమున్॥ పెద॥ 52

మ॥ సదయానందద శత్రుసూదనమహాసామర్థ్యపూర్ణాకృతీ
త్వదధీనంబు సమస్తమైనజగమున్ త్వద్రూపమత్యంతమున్
ఇదిభావించిన గల్గుమోక్షము భవానీశాజగద్రక్షకా॥పె॥53

మ॥ మదిభావించెద మోక్షదాయివిని నన్మత్తేభ భర్మాంబరా
ముదదా సర్వసుఖావళిప్రద సదామూర్ఖప్రజాసంహరా
తుదిహీనా సకలార్థ సిద్ధిద మహాతోషాలవాలా శుభా॥పె

మ॥ ముదదాశంకర మోక్షదానపర వామోరుప్రియాప్రాప్తిదా
హృదయానందద సర్వకామఫలదా హీనాతిరిక్తాస్పదా
పదమానందదమీయుమావరద యాప్తానందగౌరీశ్వరా॥పె॥

మ॥ సదయా జూపుమునీసురూపమును నాశాంకశపుత్రాళితో
పదముల్మ్రొక్కెడి భక్తరాజతతితో భార్యాళితో నిత్యము
న్ముదముంజెందుచునున్నదానినిసదా మోదంబుగల్పింపుమా॥పె॥

మ॥ పదముల్మ్రొక్కెదభక్తినీయుమాదయన్ బాపాత్ముజేపట్టుమా
ముదముల్గూర్పుముముక్తిలాభముమహామోదంబుతోజూపుమా
ఇదిగోరాయని యిన్నగోరికనునోయీయంచు మాటాడు
డుమా॥పెద॥ 57

మ॥ సదయాయిమ్ముజయంబులెల్లెడలయాశాపూర్తిగల్పింపుమా
వదలన్జేయుముదుష్టబుద్ధిని దయ వర్ధిల్లగాజేయుమా
గుదురన్జేయుముగుంపుగాశుభములన్ దోషంబువారింపుమా॥పె॥58

మ॥ కదనంబెందును లేకయుండునటుల గల్పింపుమా సద్దయన్
సుదినంబుల్దయగూర్పుమా వరద వేసోల్లాస సంభాషణల్
గుదిగూర్పన్దయసేయుమా శుభదసాంగోపాంగసర్వార్థదా॥పె॥

మ॥ సదయానేకసహస్రకోటి యువతీసంఘంబు లత్యంత భ
క్తిదలిర్పన్వియదావృతస్ఫురణచే దీపించుచున్దిక్కులన్
ఇదిగోవచ్చుచునున్నవో శుభదనిన్నింపొప్పవేవేడుచున్॥ పె॥60

మ॥ సదయా నిర్మలభూషణాంచితతనుచ్ఛాయాతిరమ్యాంబికా
వదనాంభోజసుదీప్తిభూషిత మహావక్షస్థలప్రాజ్ఞ నా
రద వాల్మీకి వశిష్ట గౌతమమునీంద్రాభిస్తుతానందమా॥ పె॥61

మ॥ ఇదిఖర్జూరఫలంబు గంధమిది గోత్రేంద్రేశభక్తేష్టదా
ఇదికర్పూరపుహారతిన్ సుధర సద్వస్త్రంధసంపాదకా
మదిదీర్ఘనుమయ్యాదీని వరదామాన్యాసుఖానందదా॥ పె॥62

మ॥ గదచేతంగొని దేవయోనిసమితిన్ ఖండంబులజ్జేసియు
న్మదపాపాత్ముల పీచమున్ గొనిచి సన్మార్గాత్ములంబ్రోచియు
న్ముదమున్ జెందుగిరీశ కావుమునమున్ముద్దొప్ప శాతోదరా॥ పె

మ॥ పదునాల్గేడులునిన్ను గొల్చియొగదా భావంబులో నెప్పుడున్
తుదియుద్ధంబునద్రుంచె రావణుని నీతోనాటియే రాముడున్
అదిగాకన్మది నెంచుకృష్ణుడును నాహా నీదు నామంబునే॥ పె॥64

మ॥ మదనోద్రేకులు మానమానసులు సన్మార్గానుసంచారులు
న్మదిమిం జెందిన ధీరసత్తములు నామోదించి నీనామము
న్మదిలో నెంతురుగాదె నిత్యమును గామారీ సురాధీశ్వరా॥ పె

మ॥ హృదయానందదవిశ్వరూపవరదా హృద్యాత్మవిద్యాలయా
హృదయంబందున జేరిచేయుపనులన్ హృద్యంబుతో గూర్పమా
విదితంబైతనరారు నీదుమహిమా విస్తీర్ణపత్రేశ్వరా॥ పె॥ 66

మ॥ మదహా క్రోధహా మత్సరాపహా మదోన్మత్తారి గర్వాపహా
యదురాడ్వంశజకృష్ణమూర్తిహృదయాహ్లాద స్ఫురద్విగ్రహా
బెదరన్జేయుచు ముదయ్యముస్సభదమాభీతిన్వడిన్బాపుమా॥ పె॥

మ॥ కుదరన్జేయుము మానాగుజాడ్యమును సంకోచంబు బోగొట్టుమా
ఇది నీరాయని యిమ్మమంజువడిగా యేపార గన్పింపుమా
ముదిజాయామణితో సమున్నతమహామోదంబుతో ముందరన్॥ పె

మ॥ మదదావానల కాలమేఘనిభ కామారణ్య దావానలా
యదయానీక గజేంద్ర సింహా సరసాహ్లాదాభివృద్ధిప్రదా
పదపంకేరుహమేసుస్రముక్కదను సంభావించు మాహ్లాదుమా
పెదకాకాని పురాధినాథ శివ నన్బ్రేమన్వడిన్బ్రోవుమా. 69

మ॥ సదయుండందురు నిన్ను గొందరు మహాసంతోషి గాగొందరు
న్మదదాయీయని గొందరందురు జుమీ ముద్దొప్ప నాకిప్పుడీ
ముదమున్గూర్చిన సత్యమైదనరు సమ్మోహాగ్ని కాలాంబుదా॥ పె

మ॥ ఇదిరానీకు పరాక్రమంబు వరదా యిన్నాళ్లు నే వేడిన
న్మదిలో గల్గను వీనిగాతుమనుచు న్మల్లేశ్వరానికు ని
హృదయంబార్ద్రమటంచు బల్కుదురు నేనిమాట నేనమ్మితిన్ ॥ పె

మ॥ విదితబ్రహ్మాండ నిన్నుదల్తురు మదిన్విజ్ఞాన సద్రూపుగా
మదనోద్రేక విశిష్టమానసులు రామారూపవామాంగుగా
ఇదె నేనెంచుదు భక్తమానసిక సర్వేష్టార్థసంపాదిగా॥ పె॥ 72

మ॥ సదయుండైన కిరీటిమున్ను మదిలో చాలొప్పయేమంత్రము
న్మదమొప్పారబఠించెనో యదియె నేమోదంబుతో మంత్రము

న్నదయుల్ మెచ్చబఠింతు నెప్పుడును బల్సంతోషచిత్తుండనై
పెదకాకాని పురాధినాథ శివ నన్బ్రేమన్వడిన్బ్రోవుమా. 73

మ॥ పద మానందదమంచు వేదతతిబల్కల్వావిణ్యమే పార బ
ల్కు దురాచారులు పొందరాదనియు సంకోచంబు నేమాత్రము
న్మదిలో నెంచకుడంచు నిత్యమనియున్నాన్యాత్మనాకీయుమా॥ పె

మ॥ చదువారంభము జేయబోవుతరి సంశ్రావ్యంబు నీమంత్రమున్
జదివారంభము జేతు రెల్లజనులు న్సంతోష మగ్నాత్ములై
ఇది నీ మంత్రమహోన్నతంబు మదిలో నేమంత్రము న్నాటదే॥ పె

మ॥ వదనంబందున బూసి భస్మమును సర్వాధిక్య నీమంత్రము
న్మదిలో నెన్నుచు గంఠమందున మహాన్మాంగళ్యరుద్రాక్షల
న్మది దీరన్ధరియించు మానవుడు సామాన్యాతిరిక్తాత్ముడౌ॥ పె॥

మ॥ చదువా వేలను సంధ్యవేళలను మహాత్స్వరంబులు న్నేలనీ
పదపద్మంబులు మ్రొక్కు టొక్కటియె చాలు భాగ్యంబుమ
హేశ్వరా
ఇది యేమానవుడొందగునో వరద దేవేంద్రోక్ష గంగాధరా॥ పె

మ॥ సదయా శారదచంద్రికాధవళ భాస్వద్రత్న హారోజ్జ్వలా
యదయోద్రేకనివార కాఖిలమునీంద్రాభిస్తుతానందమా
మది మమ్మాశ్రితకిన్నిన్న వేడదను నామాలిన్యము న్బాపుమా॥ పె

మ॥ మది యానందమయంబు సంతతము సన్మార్గప్రబోధానుగం
బుదితాజ్ఞానవినాశకారణము హా సోదంబు తేజోమయం
బిది నీవారికి నీకు సంగలదు నాకీశ్రీగ బ్రోవుమా॥ పె 79

మ॥ ఇదియాశ్చర్యయుతంబు జంచలము మాయాగాదిని నేమానవు
ల్మదిభావించరు సత్యమిద్దియనుచున్నాన్యుల్బుధేంద్రోత్తముల్
ఇదిభావింతురు సత్యమీవెయనుచున్నీబుద్ధినాకీయుమా॥ పె 80

మ॥ మెదడున్ రక్తము చీల్చిదయ్యములకు న్మేలంచు భక్షించుచున్
ఎదలో నెంచుచు భక్తిరాజసమితి న్నెప్రస్తుగా పాడుచు
న్మదితన్గాడి సుఖంబుచేదనరునో మోదాత్మ దుర్గాపతీ ॥పె

మ॥ ఉదయజ్జన్వనవార కామినులు హాసోద్భాస్యదికాంతులై
పదధాసాయనిపాటబాడుచు మహాభాగ్యలవాలు న్నిను
న్మదిలోనమ్మి బరుంకిరియుడను భీమాకర కామాంతకా॥పె

మ॥ మది కారుణ్యరసాబ్ధిపూరితము భూమానందసంయుక్తము
స్పదయంబాశ్రితరక్షకంబును మహాసారంబు నిత్యోత్సవా
స్పదమద్రీంద్రసుతామజపూజితము సాంబాసికుయొల్లప్పుడున్ ॥పె॥83

మ॥ మదధారాధర వయురూప సకలత్మానాథ మల్లేశ్వరా
విదితాహారవిహార మోక్షసుఖదా విఘ్నాంతకా సర్వదా
హృదిభాపించెదసేదరూపము సదా హీంద్రావిముక్తాస్పదా॥పె

మ॥ ఇదిమందారసుమస్రజంబు శుభదంబింద్రాద్రిసంభావ్యమున్
హృదయానందదమద్రిరాజతనయాహృద్యంబు సర్వోత్తమం
బిదిసర్వర్తుభవంబుదీనిగనుమా యింపారనర్పించెదన్ ॥పె॥ 85

మ॥ ఇదినానావిధరత్నపూరితము సుమిన్నారత్నసద్ధామమున్
మదిభావించిన గల్గుసంపదలనామాన్యంబగున్ దీనిన్
కదివారంబులు దాల్చునెవ్వడు మహాభాగుండువాడయ్యెడిన్ ॥పె॥

మ॥ మదిరాపానుఁడు మత్తచిత్తుఁడును గామాంధుండునన్మార్గుఁడు
న్మదిభావింతురు నీదునామమును సామాన్యంబె నీనామమో
ముదసంయుక్తపుదివ్యమానసుఁడసమ్మోదాత్మధీరోత్తమా॥ పె

మ॥ ఇదివిధవ్యుపురూప మిందుధర నేడేరీతి గాన్పించె నా
కిదిగో జూడుడటంచు మాధవుడుమాయాయంచులోకేశుడు
న్మదినీకర్పణమంచునింద్రుడునుసన్మాన్యాత్ముఁడుండఁగా॥ పె

మ॥ ఒదవున్భాగ్యసమృద్ధి జంతుతతికి న్నొప్పారనీనామమున్
జనువ న్పద్మభవాదిదేవతల కాశల్మిదు సేవింప గో
ష్పదమాసబ్ధిదరింపనాస్పదము కాస్వర్గాదిలోకంబులున్॥ పె॥89

మ॥ ఇదిరా నీదగుదివ్యచింతనము నేడీసుండ కల్పించెరా
ముదితోపేతము బుత్రసంయుతము సద్విత్తాభిసంయుక్తము
న్గుడన్గౌరయుండెడినీదురూపము మహాగోప్యంబు హోరాళిచే॥ పె

మ॥ త్రిదశేంద్రాగ్రి సుపూజితాంఘ్రియుగళా దేవ త్రిలోకేశ్వరా
మదినీకర్పణ జేసినాడ వరదా మాన్యా మృగాంకాంకితా
యెదుటన్నిల్వుముగార్యమేమి యనుమా యేమైనమాట్లాడుమా
పెదకాకాని పురాధినాధ శివ సర్వేశస్వతంత్రప్రభూ. 91

మ॥ ముదితస్వర్గాదిమృగాంక భూషణ సముద్భూతామలాకాగవే
గ దయాసంగత రమ్యముందరికి నాకార్యంబుసంపూర్తిగా
కుమురన్జైయుముభక్తవత్సలుడ నాగోద్రిక్తసంభూషణా॥ పె॥92

మ॥ హృదయావాసమనోజ్ఞరూపవిభవా హృద్యాస్పదాశంకరా
బదరీకాననయోగి మానససరఃపద్మాయమానాకృతీ
సదయా సద్గతికారణా శుభ సహస్రాక్షత్రిలోకేశ్వరా॥ పె

మ॥ త్రిదశానీకకిరీటరత్న చయ సందీప్తాచ్ఛపాదాంబుజా
మదనారీంద్రఖగేంద్రచంద్రవదనోమాక్రాంతవామాంగనా
మదిలోజేరి సుఖంబు గూర్పుము సదామల్లేశ్వరాభోగదా॥ పె

మ॥ సుదమూద్యేశతమూభవాసురులు సంక్షోభంబు గావింప ని
న్నుదమూసింధుసుదేవుడో సదయునన్నున్గావుమాయంచనన్
ముదమున్జెందిభయంబు బాపిశుభసమ్మోదంబున్గూర్పవే॥ పె॥95

మ॥ మదకాలాంబుదఘోరవాయునిభరామాసక్తవామాంగశా
రదచంద్రాపన నందివాహన శుభారాధ్యా స్ఫురన్మంగళా
మదినీకర్పణ జేసివేసితిని గామారీ చిదానందదా॥ పె॥ 96

మ॥ సుదినంబయ్యెను నేను చంద్రధర సుశుద్ధాత్మ నీరూపు నా
మదిభావించినరీతిగన్పడెను సామాన్యంబె నాభాగ్యమో
హృదయానందదభవ్య తేర్పడెనుబల్ హృద్యంబుగా జూచితిన్ ॥పె

మ॥ ఇది సామాన్యుల కందరానిపద మిందెవ్వండును ల్నేడు దు
ర్మదు డత్యంత వివేకులందరరయన్ మత్తేభచర్మాంబరా
ఇదినాకబ్బె భవత్పాదమున నింకేమయ్యసంతోషమా॥ పె

మ॥ పదమానందకరంబు సంతతము సంభావ్యంబు గంగాధరా
ముదమున్జేయును సర్వసంపదలు సంపూర్ణంబుగా గల్గెడిన్
ఇదికాకానిపురంబు దీనికిదె దీటైదైన లేదెద్దియున్॥ పె॥ 99

మ॥ సదయా శంకర సద్గుణాలయ సమస్తాశావకాశాస్పదా
ఇదినీకర్పణ జేసినాడ వరదా యీశాభవానీయుతా
ఇదిసంభస్తుతి భక్తితో వినిన గానిమ్మానవుడి న్గోరికల్॥ పె॥100

మ॥ ఇదినానావిధపుణ్యసంయుతముగా నిం చెన్వ దేశోదికల్
మదిభావించిన నిచ్చనీశ్వరుఁడు సామాన్యంబుగా నందరు
న్మదిభావించుఁడి చంద్రశేఖరుని నా మాటల్మదిన్నమ్మి శ్రీ
కదకాకానిపురాధనాథ శివ సత్ప్రేమన్వడిన్బ్రోవుమా. 101

బండ్లమూడి వేంకటశాస్త్రి కృత

కాకానీశ్వర శతకము

సంపూర్ణము